సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా




# కూటమి విజయం తథ్యం - వల్లభనేని చందు




**ఎటపాక, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి విజయం తథ్యం అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని, ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం అని పేర్కొన్నారు. ఎన్డిఏ కూటమి అధికారంలోకి వస్తే కేంద్రం నుండి నిధులు రాబట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలో ప్రథమంగా ఉండాలి అంటే ఒక్క బాబుతోనే సాధ్యం అని అలానే కేంద్రం లో బీజేపీ అధికారంలో కి రావాలి అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మిరియాల శిరీష దేవికి మరియు అరకు పార్లమెంట్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీతకి ఓటు వేయాలి అన్నారు. బాబు సూపర్ సిక్స్ హామీలు అందరికీ తెలియచేసే విధంగా పార్టీ రూపొందించిన "బాబును రప్పిద్దాం" కార్యక్రమం మంగళవారం కిష్టవరం గ్రామంలో తెలుగు యువత నాయకులు దానే ప్రసాద్ మరియు దానే రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ సిక్స్ హామీలు మరియు జగన్ పరిపాలనలో మోసపూరిత పథకాల గురించి బాబు వస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటుంది అనేది తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరి సతీష్, వల్లభనేని కిషోర్, పర్శిక భద్రయ్య, అపకా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఒరిజనలా..డూప్లికేటా..?

**- ఎన్నికల కోడ్ ఉండగా నూతన నియామకాలా..?**

**- లక్ష్మీగణపతిపై రచ్చ రచ్చ**

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఎన్నికల కమిషన్ అనుమతి లేనిదే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న వారు, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి ఎలాంటి బదిలీలు, నూతన నియామకాలు చేయడానికి లేదు. కానీ దేవాదాయ శాఖ తానే రాజు తానే మంత్రి అన్న విధంగా వ్యవహరిస్తోంది అనడానికి ఓ సంఘటన జరిగింది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు గ్రూపు దేవస్థానంలో లక్ష్మీగణపతి ఆలయం ఉంది. ఈ ఆలయంలో చిరువురి సుబ్రహ్మణ్య శర్మను అర్చకునిగా నియమిస్తూ దేవాదాయ కమిషన్ కార్యాలయం నుంచి ఈనెల 23వ తేదీతో ఓ లేఖ బయటకు వచ్చింది. ఈనెల 29వ తేదీ రాత్రి ఆ లేఖను ఆలయ ఈవో రామలింగం ప్రస్తుతం పనిచేస్తున్న అర్చకులకు ఇచ్చారు. ఎన్నికలకు కోడ్ అమలులో ఉండగా నేరుగా కమిషనర్ కార్యాలయం అర్చకుడిని నియమించడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఎన్నికల కమిషన్ అధికారులు చెబుతున్నారు. పైగా ఈ ఉద్యోగం కోసం సదరు శర్మ 20వ తేదీన దరఖాస్తు చేసుకున్నాడట. తూర్పుగోదావరి జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ 22న నివేదిక ఇచ్చేసారట. 23న పోస్టింగ్ ఇచ్చేసారట. ఇది ఆ నియామకం సారాంశం. ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే అతని విద్యార్హతలు చూడాలి. అక్కడ ఖాళీ ఉందా లేదా చూడాలి. అర్చక పరీక్ష నిర్వహించాలి. ఇవేమీ లేకుండా అంటే ఒక్కరోజులో డీఈవో నివేదిక ఇచ్చేసారు. రెండో రోజు నియామక ఉత్తర్వులు ఇచ్చేసారు. ప్రపంచంలో ఇది ఎనిమిదవ వింత అంటున్నారు దేవాదాయశాఖ అధికారులు. వాస్తవానికి ఎవరికైతే ఉద్యోగం ఇచ్చారో ఆ శర్మ ఇప్పటికే ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. అది పెండింగ్ లో ఉంది. మరోపక్క ఇది నకిలీ ఆర్డర్ అనడానికి దేవాదాయ శాఖ ఉద్యోగులు పలు కారణాలు చూపుతున్నారు. ఏదైనా ఆలయంలో నియామకం జరిగినప్పుడు ఆలయ ఈవో తోపాటుగా సంబంధిత ఇన్స్పెక్టర్, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్, జాయింట్ కమిషనర్ తోపాటు కమిషనర్ కార్యాలయ సెక్షన్ కు కూడా పంపుతారు. అవి ఏమీ లేకుండా కేవలం ఈవో, ప్రస్తుతం పనిచేస్తున్న అర్చకుడుకు కాపీ ఇస్తున్నట్లుగా ఈ ఆర్డర్‌లో ఉంది. దీనిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డిజిటల్ సిగ్నేచర్ కనపడటం లేదు. డిజిటల్ సిగ్నేచర్ పెట్టినప్పుడు తేదీ, టైము కూడా వేస్తారు. అవి ఏమీ లేవు. అదే విధంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకోవడం, రెండు రోజులకే ఉద్యోగం ఇచ్చేయడం అనుమానాలకు తావిస్తోంది అంటున్నారు ప్రధాన కార్యాలయంలో సిబ్బంది. దీనిపై విచారణ చేస్తే ఈ ఆర్డరు తమకు సంబంధం లేదని సంబంధిత సెక్షన్ ఉద్యోగులు చెబుతున్నారు. మరిది నకిలీనా .. ఒరిజినలా..? ఒరిజినల్ అయితే దరఖాస్తు చేసుకుంటే ఒకే ఒక వ్యక్తి దరఖాస్తును ఎలా ఆమోదించేసారు. పైగా ట్రిబ్యునల్‌లో పెండింగ్ లో ఉంది. ఉద్యోగం ఎలా ఇచ్చారు. ఈ సమయంలో ఉద్యోగ నియామకాలు చేయవచ్చా..? కనీసం వర్క్ అడ్జస్ట్‌మెంట్ కూడా చేయకూడదని ఈ శాఖలోనే ఉంది. ఇలాంటి నేపథ్యంలో ఈ నియామక ఉత్తర్వులు సంచలనంగా మారాయి. ఇది చూసి ఈవోలు నివ్వెరతున్నారు. ఎక్కడో తేడా జరిగింది అంటున్నారు. దీనిపై కమిషనర్ స్పందించాలని ఉద్యోగ, అర్చక సంఘాలు కోరుతున్నాయి.



File No. COE-12014(20)/04/2024 A.S.E.C - ENDOWMENTS

Office of the Commissioner, Endowments Department, A.P. VIJAYAWADA

BY ORDER OF THE COMMISSIONER

CHANDRA KUMAR T
Additional Commissioner

# వాసంశెట్టి సుభాష్ ముమ్మరంగా ప్రచారం

**అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న మహిళలు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురం మండలం వేగాయమ్మ పేట, వెంకటాయపాలెం గ్రామాలలో ఎన్‌డిఏ కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి అవ్వ తాత అక్క చెల్లెమ్మలను అన్నదమ్ములను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. తను పదవిలోకి రాగానే మీ కష్టాలు తీరుస్తానని వారికి హామీ ఇచ్చారు. పలు ప్రాంతాలలో సుభాష్‌కు మహిళలు హారతులు ఇచ్చి, పూలమాలలు వేసి దుస్సాలువాలు కప్పి బ్రహ్మరథం పట్టారు. జరుగుతున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్, రామచంద్రపురం నియోజకవర్గ స్టార్ క్యాంపెనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయలనుండి తప్పుకుంటా - పరమట శ్యామ్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఆరోపణలు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటానని అమలాపురం నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మేధా గార్డెన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ 29 సంవత్సరాలు నుండి తెలుగుదేశం పార్టీకి సేవ చేశానని, 5 సార్లు పార్టీ టికెట్ విషయంలో నన్ను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అందరి సహకారంతోనే నామనేషన్ దాఖలు చేసాను, అన్ని పార్టీలు నుండి అన్ని వర్గాల నుండి నాకు పూర్తి మద్దతు ఉందని, నేను గెలుస్తాను అనే ఓటమి భయంతోనే నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు, నిజంగా చితశుద్ధి ఉంటే నిరోపించండి అంటూ సవాల్ విసిరారు. అమలాపురం నియోజకవర్గం నుండి ప్రజలు నాకే పట్టం కట్టబోతున్నారు అని శ్యామ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యాళ్ల జగ్గారావు, ఇంటిపల్లి నాగబాబు, బుద్ధిగ్రశ్రీను, తొత్తరముడి సాయి, భీమ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పాలెంలో గిడ్డి ప్రచారం



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని పి.గన్నవరం, యర్రంశెట్టివారి పాలెం గ్రామాలలో ఎన్డీఏ కూటమి పి. గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పి.గన్నవరం గ్రామంలోని డిఎస్ పాలెం నుండి ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు పలుచోట్ల మహిళలు హారతులు పట్టి ఆశీర్వాదం అందచేశారు. అదేవిధంగా గ్రామాలలోని పలు దేవాలయాలను ఆయన, స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన దర్శించుకున్నారు. అదేవిధంగా ఎస్సీ పేటలలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పలు ప్రాంతాలలో డ్రైనేజీ, రహదారి ఇతర సమస్యలను ఆయన ప్రజలు, స్థానిక నాయకులను అడిగి తెలుసుకుని వాటిని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భవానీ కాలనీ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గతంలో శంకుస్థాపన చేసి వదిలేసిన శిలాఫలకాన్ని ఆయన పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని స్థానిక ప్రజలకు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పి. గన్నవరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. వయోభారం కారణంగా ఆయన ఎన్నికల ప్రచారంలో కనీసం జాతీయనాయకుల విగ్రహాలకుదండ వేయలేకపోతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమా లలో ఆయన వెంట పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సహ సమన్వయకర్త నామన రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, తెలుగుదేశం మండల అధ్యక్షుడు తోలేటి సత్యనారాయణమూర్తి, పి. గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, మాజీ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు యర్రంశెట్టి సాయిబాబు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మట్టపర్తి రామకృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి గోపాలకృష్ణ,పి.గన్నవరం గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి, యర్రంశెట్టి వారి పాలెం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి త్రివేణి ఎంపీటీసీలు పులపర్తి చిన వెంకటలక్ష్మి, యర్రప్రగడ స్వర్ణలత, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మీకు అండగా నేనుంటా


**- పిల్లి సూర్య ప్రకాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ ప్రసన్న విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టణ ఆటో యూనియన్ ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆటో యూనియన్లు అందరికీ ఆపద అనే మాట వస్తే కనుక దానికన్నా ముందు నేను ఉన్నాను మీకు అండగా అని ఆయన హామీ ఇచ్చారు. పట్టణ ఆటో యూనియన్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సూర్య ప్రకాష్‌కి పూర్తి మద్దతుతో అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆటో యూనియన్ సంఘాల ప్రెసిడెంట్లు, సెక్రెటరీలు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన కోసం ఉమ్మడి కూటమిని గెలిపించండి

**- కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు**



**అమలాపురం/ ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** అయిదేళ్ల వైసీపీ అరాచకపాలన పోయి ప్రజా పాలన కోసం త్వరలోనే జరగబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమిని గెలిపించాలని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలతో సుబ్బరాజు ఎన్నికల ప్రచారకార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటా తిరిగి ఓట్లును అభ్యర్థించారు. ఈసందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించిన వైసీపీ నాయకులను ఈ ఎన్నికల ద్వారా ఇంటికి సాగనంపాలన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం గత అయదేళ్లుగా అభివృద్ధికి దూరమయ్యిందని, గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆరోపించారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ప్రతీ పనికి కమీషన్లు తీసుకుని ప్రజల అవసరాలను పూర్తిగా వ్యాపారకోణంలోకి మార్చుకున్న ఈ వైసీపీ నాయకులను ఓడించి అభివృద్ధిని చూడాలన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు శాంతి భద్రతలు కోసం మే 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి కూటమి అభ్యర్థులమైన తనను, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధూర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలో అభివృద్ధిపైనే దృష్టిసారించి ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి గెలుపుతోనే ఆభివృద్ధి జరుగుతుంది

**- జనసేన ఎంపీ అభ్యర్థి ఉదయ్ గెలుపు తథ్యం**

**- జనసేన నాయకులు మధు వీరేష్**












**తుని,మేజర్‌న్యూస్ :**పవన్,చంద్రబాబు, మోదీల సారథ్యంలోని కూటమి అభ్యర్థులువిజయం సాధిస్తేనేరాష్ట్రఅభివృద్ధి జరుగుతుందని కాకినాడ పార్లమెంట్‌జనసేన కమిటీ సభ్యులు మధు వీరేష్ అన్నారు. తుని స్థానిక 15వ వార్డులో నాయకులు కనిగిరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఇంటింటా జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా జనసేన కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ తుని ఇన్చార్జ్ దేవు మధు వీరేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు గ్లాస్ గుర్తుపైన, తుని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్యకు సైకిల్ గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మధు వీరేష్ మాట్లాడుతూ కాకినాడ ఎంపి అభ్యర్థి టీ టైం ఉదయ్ మంచివాడని, అందరికీ అందుబాటులో ఉండి మీ ఇంటి పెద్ద కొడుకులా ఉంటాడని, గ్లాసు గుర్తుపై ఒక ఓటు, సైకిల్ గుర్తుపై మరో ఓటు వేసి ఆఖండ మేజారిటీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇంటింటి జనసేన కార్యక్రమంలో నాయకులు అద్దేపల్లి బాలాజీ టీం మరియు పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమమే మళ్లీ గెలిపిస్తుంది

**- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమమే మళ్లీ గెలిపిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే చర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు గ్రామంలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అర్హత ఉన్న ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా ప్రతీ గడపకు అందించామని, గత పాలకులలా ప్రజలను మోసం చెయ్యకుండా అభివృద్ధి చేసి చూపించామని, వచ్చే ఎన్నికలలో మీ రెండు ఓట్లు వేసి ఎంపిగా రాపాక వరప్రసాద్‌ని, మరలా ఎమ్మెల్యేగా చిర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరలా ఏర్పాటు చేసిన వెంటనే వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు ప్రజల గడప వద్దకే అందిస్తామని, అర్హత ఉండి ఇండ్ల స్థలాలు పొందని లబ్దిదారులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కూడా నిర్మిస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ బొబ్బర్లంక గ్రామంలో జగనన్న ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా సుమారు 12 కోట్ల 69 లక్షల రూపాయలు, అబివృద్ధి కార్యక్రమాల ద్వారా సుమారు 1 కోటి రూపాయలు కలిపి మొత్తం బొబ్బర్లంక గ్రామంలో సుమారు 13 కోట్ల 69 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది అని తెలియచేశారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతీ గ్రామంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేసి చూపించామన్నారు. ప్రజలు జరిగిన మంచిని గమనించి మంచి చేసే జగనన్న ప్రభుత్వానికే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నా రు.

## మాజీ మంత్రి చిక్కాల ఎన్నికల ప్రచారం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం చంద్రంపాలెం గ్రామంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు ఎన్నికల ప్రచారన్ని చేపట్టారు. పెద్దాపురం నియోజక వర్గ కూటమి అభ్యర్థి నిమ్మకాయల చిన రాజప్పకు మద్దతుగా మంగళవారం ఆయన ఎమ్మెల్యే తనయులు నిమ్మకాయల రంగనాగ్ తో కలసి ఎన్నికల ప్రచారన్ని చేపట్టారు. తెదేపా మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటా ప్రచారంలో చిక్కాల ప్రజలను కలిసి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై వివరిస్తూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రం అభివృద్ధి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి సిట్టింగ్ ఎమ్మెల్యే రాజప్పను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఇంకా గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు తెదేపాలో చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణం భీమేశ్వర స్వామి మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ మహంకాళి వెంకట గణేష్ సహా పలువురు మంగళవారం తెదేపాలో చేరారు. పెద్దాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమం లో సామర్లకోట కు చెందిన ట్రస్ట్ బోర్డు సభ్యులు గణేష్, గండి వీరేంద్ర వైసీపీని వీడి రాగా వారికి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే చినరాజప్ప చెప్పారు. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకొని రాబోయే టిడిపి గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ తెలుగుదేశం జనసేన, బీజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెబల్ విజిల్‌తో ఉలిక్కిపాటు..!

- ఉమ్మడి కూటమి అభ్యర్థి గెలుపు ప్రభావం తప్పదా..
- స్వతంత్ర్య అభ్యర్థి శ్యామ్‌తో ఓట్లు చీలిపోయే ప్రమాదం.?
- గెలుపుపై కూటమి అభ్యర్థి ధీమా..







అమలాపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని ఉమ్మడి కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు తన ప్రచారంలో దూసుకుపోతుండగా మరోపక్క టీడీపీ రెబల్‌గా నామినేషన్ వేసి ఏమాత్రం వెనక్కు తగ్గకుండా పోటీకు నేను సైతం సై అంటున్న రెబల్ అభ్యర్థి, సమనస సర్పంచ్ పరమట శ్యామ్‌కుమార్‌తో ఇబ్బందులు తప్పేటట్టు కనిపించడంలేదు.. తగ్గేదేలా అన్నట్లు విజిల్ గుర్తుతో ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభించిన శ్యామ్‌కుమార్ మరింత ముందుకు వెళ్లగలిగితే కూటమి అభ్యర్థి గెలుపుపై ప్రభావం తప్పదన్న సంకేతాలు వినిపిస్తున్నాయి... ఇది వైసీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్‌కు కలిసొచ్చే అంశం కాగా మరోపక్క గాజు గ్లాసు గుర్తును పోలిన గ్లాస్ టంబ్లర్ గుర్తు లోక్ తంతారిక్ జనతాదళ్ పార్టీ అభ్యర్థి జంగా రాజేంద్రకుమార్‌కు రావడంతో మరో పక్క కొత్త తలనొప్పి కనిపిస్తోంది..

తగ్గేదేలా అంటున్న శ్యామ్‌కుమార్.. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలు 2004లో సీన్ మళ్లీ రిపీట్ చేస్తారని పరమట శ్యామ్‌కుమార్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.. ఇదిలా ఉంటే ఇప్పటికే శ్యామ్‌కుమార్‌ను టీడీపీ నుంచి సస్పెండ్ చేస్తూ అధికారిక ప్రకటన కూడా వెలువడింది.. పార్టీ తనను ఏనాడూ గుర్తించలేదని, గడచిన 20 ఏళ్లుగా పార్టీకోసం ఎంతో కష్టపడ్డానని, అయితే నాలుగుసార్లు టిక్కెట్టు ఇస్తామని నమ్మించి పార్టీ మోసం చేసిందని ఆయన ఆరోపిస్తున్నారు.. ఈనేపథ్యంలోనే తను రెబల్ అభ్యర్థిగా బరిలో దిగానని, ఏదిఏమైనా ఈ ఎన్నికల్లో గెలిచే తీరుతానని చెబుతుండగా శ్యామ్‌కుమార్‌కు అంతసీన్ లేదని కూటమి అభ్యర్థితోపాటు టీడీపీ శ్రేణులు కొట్టిపారేస్తున్నారు.. సీన్ ఎంత ఉందో ఎన్నికల తరువాత తెలుస్తుందని శ్యామ్ కుమార్ బదులిస్తున్నారు...

ఓట్లుకు చిల్లుపడితే ప్రమాదమే..కూటమి తరపున బరిలో ఉన్న టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుకు అన్నివైపులా సంకట పరిస్థితి కనిపిస్తోంది.. రెబల్ అభ్యర్థి పరమట శ్యామ్‌కుమార్ వల్ల టీడీపీకు పడే ఓట్లు గనుక చిల్లుపడితే నష్టపోయేది కూటమి అభ్యర్థే నని విశ్లేషకులు చెబుతున్నారు. మరోపక్క జనసేన ఓటు షేరు ఖచ్చితంగా వస్తుందని ధీమాతో ఉన్న కూటమి అభ్యర్థికి గ్లాస్ టంబ్లర్ గుర్తు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. ఇప్పటికే జనసేనలో గాజు గ్లాసు గురించి గత నియోజకవర్గ ఇంచార్జ్ రాజబాబు ప్రజాసంకల్ప యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు.. అయితే ఇక్కడ జనసేన పోటీలో లేనప్పటికీ చాలా మంది అలవాటులో పొరపాటుగా గనుక గ్లాస్ టంబ్లర్ గుర్తుకు గుద్దేస్తే మరింత నష్టం వాటిల్లక తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. మరో పక్క పేరును పోలిన పేర్లుతో మరొక ఇబ్బంది పొంచి ఉండగా ఇదీ వైసీపీకు అనుకూలంగా మారేందుకు ఆపార్టీ వ్యూహమని చెబుతున్నారు.

ఎన్ని కుట్రలు పన్నినా విజయంపై ధీమా..ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురుగా ఉన్నా అంతిమ విజయం నాదేనని ఉమ్మడి కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ధీమా వ్యక్తం చేస్తున్నారు... టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓట్లు చెక్కు చెదరవని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయే అవకాశం లేదని, ఇక రెబల్ అభ్యర్థి టీకప్పులో తుపాను లాంటిదని లైట్ తీసుకోమంటున్నారట..

ఇక వైసీపీ తన పేరున పోలిన పేర్లుతో అభ్యర్థులచేత నామినేషన్లు వేయించినా ప్రజలు అన్నీ గ్రహించగలరని, వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా అంతిమ విజయం మాత్రం తనదేనని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు..

## అడబాల పదవీ విరమణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేవాదాయ శాఖలో 31 సంవత్సరాల సర్వీసు పూర్తయిన నగరంలోని బంగారు చిన్న సోభనాద్రి సత్రం కార్యనిర్వహణ అధికారి అడబాల శ్రీనివాస్ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను స్థానిక పైడా కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు. జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారా యణమూర్తి, ఈఈ తోట దుర్గేష్ కుమార్, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ ఘనంగా సత్కరించారు. నీతి నిజాయితీతో ఆయన చేసిన సేవలు కొనియాడారు. శేషజీవితం చాగంటి కోటేశ్వరరావు శిష్యునిగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. కాగా ఆయన పదవీ విరమణ చేసిన బంగారు చిన్న శోభనాద్రి సత్రం ఇన్చార్జి ఈవోగా కాకినాడ డివిజన్ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా వేద పండితులు అడబాల శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించారు. దేవాదాయ శాఖ అధికారులు మాచిరాజు లక్ష్మీనారాయణ, సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి, ఎం.మురళి వీరభద్రరావు, పి.విశ్వనాథరాజు, వడ్డాది సత్తి బాబు, డి.శ్రీనివాస్, సూర్యనారాయణ రాజు, యర్రా వెంకటేశ్వర రావు, కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, సోమరాజు, బీ.వీ.వీ. చౌదరి, ఇతర అధికారులు సిబ్బంది ఆయనను సత్కరించారు.

## ఆత్రేయపురంలో వైసీపీ నుండి టిడిపిలో చేరికలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామంలో వైసీపీ నాయకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల వైసీపీని వీడి సుమారు వందమంది మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకట్‌రాజు (గబ్బర్ సింగ్) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు, బిజెపి సీనియర్ నాయకులు కుటుంబరావు, వేగేశ్న ప్రసాద్‌రాజు, సాగిచక్రవర్తి, ముదునూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయండి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో బుధవారం జరిగే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు చెక్కల రాజకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో గిరిజనులు, కార్మికులు,మహిళలు, దళితులు,మైనారిటీల హక్కులకు రక్షణగా ఉండే అనేక చట్టాలను రద్దుచేసి నిరంతరం ఆరెస్సెస్ ఎజెండాను అమలుచేస్తూ దాడులకు పాల్పడటం జరుగుతుందని ఆయన విమర్శించారు.రాజవొమ్మంగి మండలంలో పనిచేసే కార్మికులం దరికీ కనీస వేతనం 26వేలు అమలుచేయాలని,కార్మిక చట్టాల ప్రకారం పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలు చేయూలని,భవన నిర్మాణ కార్మికులందరికి సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,రైతాంగ,గిరిజన వ్యతిరేక విధానాలకు విస్తృత పోరటాలతోనే సమాధానం చెప్పాలన్నారు.దురదృష్టవశాత్తు రాష్ట్రంలో అధికార,ప్రతిపక్షాలలో ఎవరికి ఓటేసినా రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీకి ఓటేసినట్లేనని ఎద్దేవా చేశారు.ఎన్నికల అనంతరం హక్కులకై జరిగే పోరాటాలకు మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని,అసంఘటిత రంగం,అలాగే భవన నిర్మాణ రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజవొమ్మంగిలో జరిగే కార్యక్రమానికి కార్మికులందరూ ఈ నెల 1న స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్దకుతప్పనిసరిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు గొల్లపిల్లి ప్రసాదు,తురంగి కృష్ణ, మోర్తా అప్పారావు, సిగిరెడ్డి వీరబాబు,నాగు, పలివేల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో విస్తృతంగా టిడిపి ప్రచారం

- కూటమి అభ్యర్థి రాజప్పను గెలిపించండి
- రాజా సూరిబాబురాజు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక 26వ వార్డులో పెద్దాపురం ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పను గెలిపించాలని టిడిపి రాష్ట్ర నాయకులు మరియు మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, నిమ్మకాయల జగ్గయ్య నాయుడు కోరారు. మంగళవారం సాయంత్రం వార్డులో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం వార్డు టిడిపి నాయకులు కొల్లు రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజా సూరిబాబురాజు ఇంటింటి ప్రచారంలో భాగంగా వెళ్ళి టిడిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా చినరాజప్పకు, ఎంపిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌లకు ఓటు వేయాలని ఆయన కోరారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని, వచ్చిన వెంటనే పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగుల పెన్షన్ 6వేలు, వలంటీర్‌కు 10వేలు, మహిళలకు నెలకు 1500, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు, తల్లికి వందనం ఒకొక్క బిడ్డకు రూ.15వేలు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, రైతులకు ఏటా రూ.20వేలు, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్సీకి మొదటి సంతకం చేయడం జరుగుతుందని, సూరిబాబురాజు తెలిపారు. కావున కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, టిడిపి నాయకులు చిట్టిమోజు శ్రీను, గెడ్డం పెదకాపు, లోహి, కొల్లు దుర్గాప్రసాద్, బొడ్డు ఉదయ్ శంకర్, ట్రినిటి శాస్త్రి, ఎన్‌డిఎ కూటమి నాయకులు, వార్డులోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు అడిగే నాయకులను నిలదీయండి




సామర్లకోట, మేజర్ న్యూస్ : ఓట్లు అడిగేందుకు ఇంటికి వచ్చే నాయకులను రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ప్రజా సమస్యల పరిస్కారం పైనా ప్రజలు ప్రశ్నించాలనిఎ పి ఆర్సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( విజృంమన) తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా చైతన్య యాత్ర రథం మంగళవారం సామర్లకోటకు చేరుకుంది. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లో అరుణోదయ కళాకారులు తమ ఆట, పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ, కరపత్రాలు పంచుతూ విస్తృతస్థాయి ప్రచారాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ. 73 ఏళ్ళుగా పాలకవర్గ పార్టీలు అమలు కాని వాగ్దానాలు చేసి, ప్రజలను వంచిస్తున్నారని, ప్రజా, కార్మిక ,రైతాంగ వ్యతిరేక విధానాలను తీసుకొచ్చి ప్రజలపై బారాలుమోపుతున్నారని విమర్శించారు. . దేశంలో ఉన్న జాతి సంపదను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని, ప్రతిపక్ష పార్టీలపై సిబిఐ , ఈడి, ఐటి వంటి సంస్థలను ఉపయోగించి వారి గొంతు నొక్కేస్తున్నారని, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు కేసులకు భయపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి నరేంద్ర మోడీ చేతిలో కీలు బొమ్మలుగా మారారని విమర్శించారు. 2014లో చంద్రబాబు, 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి లు ప్రత్యేక హోదా నినాదంతో అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆరోపించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా అధిక ధరలు, పన్నులు భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం, తమ సమస్యలు పరిష్కారానికై ఓట్లు అడగడానికి వచ్చే పాలక, ప్రతిపక్ష పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం వరకు సాగే ఈ జన చైతన్య యాత్రను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు నెలబాలుడు, మల్హార్, ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి )రాష్ట్ర నాయకులు బి గంగా, పి డి ఎస్ యు (విజృంభన ) రాష్ట్ర నాయకుడు కడితే సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కే. రామలింగేశ్వరరావు, దేశెట్టి సురేష్, డాన్ శ్రీను, అరుణోదయ కళాకారులు సుధాకర్, రాకేష్, రామన్న, అరుంధతి, రాజేశ్వరి ,నిషా, మక్తుం, మండల నాయకులు అనుష, తయారు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పిఠాపురంలో విజయం నాదే...

- తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరు
- నేను చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తుంది
- పిఠాపురం నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి వంగా గీత



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అవతలి వారు నాపై చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా విజయం నాదే అని, పిఠాపురం నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి, సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని పిఠాపురం నియోజవర్గ వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి వంగా గీత విశ్వనాథ్ అన్నారు. తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై ఆమె స్పందించారు. పిఠాపురం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల్లోనూ తనకు మంచి ఆదరణ ఉందని, ఏ ఇంటికి వెళ్లినా తనను ఆ ఇంటి ఆడపడుచుగా భావించి తనను ఆదరిస్తున్నారని, పిఠాపురం నియోజవర్గంలో పాఠశాలలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మించామని, వంగా గీతకు విషయం చెప్తే కచ్చితంగా చేసి తీరుతుంది అన్న నమ్మకం పిఠాపురం నియోజకవర్గ ప్రజల్లో బలంగా ఉందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేశారని, చేస్తున్నారని, ప్రజల కొరకు, ప్రజల చేత ప్రజలచే అన్న పదానికి నిర్వచనం జగన్ అని తెలిపారు. మంచి చేశాను కాబట్టే ఓటు వేయండి అని అడిగిన దమ్మున్న నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని, ప్రవేశపెట్టిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థలు ఈ దేశానికి ఆదర్శంగా నిలిచాయని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పిఠాపురం ప్రజల ఆదరణ నాపై ఎల్లప్పుడూ ఉంటుందని, వైఎస్‌ఆర్సిపి బలమైన నాయకులు కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా... రానున్న ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

## మోసగాడు జగన్‌ను తరిమి కొడదాం

- అనపర్తి అభివృద్ధికి అవకాశం ఇవ్వండి
- రాజమండ్రి ఎన్డిఎ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుబాటి, నల్లమిల్లి
- పెదపూడి మండలంలో భారీ రోడ్ షో



**పెదపూడి, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని దోచుకుంటున్న దోపిడీ పార్టీ వైకాపాను భూస్థాపితం చేసి, అభివృద్ధికి అవకాశం కల్పించేలా మంచికి మాత్రమే ఓటు వెయ్యాలని రాజమహేంద్రవరం పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం పెదపూడి మండలంలోని వేంద్ర, చింతపల్లి, గండ్రేడు లంక, జి. మామిడాడ, పెద్దాడ, పెదపూడి తదితర గ్రామాల్లో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులు భారీ రోడ్ షో నిర్వహించారు. ఎర్రటి ఎండని సహితం ప్రజలు లెక్కచేయకుండా రోడ్ షో లో పాల్గొన్నారు. గ్రామగ్రామాన హారతులతో మహిళలు నీరాజనం పలికారు. ఈ సంధర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో సంపదను దోచుకున్నాడని, మళ్ళీ వైకాపా కు అవకాశం ఇస్తే ప్రజల ఆస్తులను కాజేయడం ఖాయమన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి విజయం సాధిస్తే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. కేంద్రం సహకారం తో రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. అనపర్తి నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామని హామీనిచ్చారు. అనపర్తి రైల్వేస్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు అధిక సంఖ్యలో సూపర్ ఫాస్ట్ ట్రైన్లకు హాల్ట్ ఇచ్చేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంను ప్రస్తుత ఎమ్మెల్యే అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. అనపర్తి లో ఈ ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని హామీనిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి ను ఎంపీగా, ఎమ్మెల్యే గా తనను కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వేంద్ర గ్రామంలో గ్రామదేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన-బీజేపీ-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## ముంపు మండలాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సోమవారం రంపచోడవరం నియోజకవర్గం ఏటపాక మండలం ఎటపాక పంచాయితీ పరిధిలోని రాయిగుడెం గ్రామంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు మరియు ఉకే ముత్తయ్య, తుర్రం సూర్యం ఆధ్వర్యంలో జరిగిన ఎన్డిఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. అలానే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యం అని, వచ్చాక గ్రామ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి అంటే రంపచోడవరం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించాలి అని, అలానే అరకు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గెలిస్తే కేంద్రం నుండి నిధులు రావడం జరుగుతుంది అని ప్రజల కు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొడిటి రవికుమార్, కోడి కాంతారావు, మువ్వా రాము, మొడే సతీష్, సీసం వెంకటేశ్వర్లు, పాయం బాబు తదతరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్య సౌధం నిర్మిద్దాం

- ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ - ఉషారాణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం పెద్దాపురం మండలం, దివిలి, చంద్రమాంపల్లి సెంటర్ నందు ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో నూరు శాతం పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కావున ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అలాగే ఓటు హక్కు యొక్క విలువను ఆమె ప్రజలకు వివరించారు. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి మన ఓటు చాలా విలువైనదని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆమె పిలుపునిచ్చారు. అలాగే స్వీప్ లక్ష్యం నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఉచిత బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరం



**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెదపూడి మండలం గొల్లల మామిడాడలో మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత బాస్కెట్బాల్ శిక్షణ శిబిరాన్ని మే ఒకటో తారీకు నుండి మే 31 వరకు నెల రోజులపాటు ప్రారంభిస్తున్నట్లు మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొలుగూరి గౌరీ శంకర్ రెడ్డి తెలియజేశారు. పాఠశాలలకు వేసవి సెలవుల సందర్భంగా ఈ వేసవిలో విద్యార్థులు బాస్కెట్బాల్ క్రీడలో ప్రారంభం నుండి బాస్కెట్బాల్ క్రీడను నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు ప్రతిరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారిణి క్రీడాకారులు శిక్షణ శిబిరానికి విచ్చేసి ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి చిర్ల వెంకట కృష్ణారెడ్డి, కోశాధికారి ద్వారంపూడి యువ రాజారెడ్డి, పాఠశాల వ్యాయామ దర్శకుడు గోపాలకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎస్.నాగేశ్వరరావుకి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.నాగేశ్వరరావు సిద్ధాంత వ్యాసం "ఫైటోకెమికల్ అండ్ ఫార్మకాలాజికల్ ఇన్వెస్టిగేషన్స్ ఆఫ్ ఆరిగనమ్ మజోరానా & నింఫాయిడ్స్ హైడ్రోఫిల్లా" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది.

ఎస్.నాగేశ్వరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా. వి.గిరిజా శాస్త్రి మరియు సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ డా. కె.రవిశంకర్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# కేసు నుంచి తప్పించుకునేందుకే చార్జిషీట్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు

## - వైయస్ షర్మిల



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** కేసు నుంచి తప్పించుకునేందుకే చార్జిషీట్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును చేర్చారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షరాలు వైయస్ షర్మిల సంచలన ఆరోపించారు. తప్పు తాను చేసి కాంగ్రెస్ మీద నెట్టడం ఒక కుట్ర అన్నారు. మంగళవారం రావులపాలెం సిఆర్‌సిలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో షర్మిల మాట్లాడారు.షర్మిల ఓడిపోతాదని జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారని అంత బాధ ఉంటే..అవినాష్ రెడ్డిని తప్పించండన్నారు. చెల్లి అని ప్రేమ ఉంటే .. మీ బాధ నిజమే అయితే..అవినాష్ తో విత్ డ్రా చేయించండని వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. చిన్నమ్మ లేఖ రాసినట్లు అవినాష్ రెడ్డి ని ఎందుకు పోటీ నుంచి తప్పించడం లేదు ? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆలస్యం అవ్వలేదు మీ బాధ నిజమే అయితే విత్ డ్రా చేయించే సమయం ఇంకా ఉంది కదా ? ఎందుకీ ముఖస్తుతి మాటలు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమి అప్పుడు మీరు ఎంత బాధపడ్డారు ? ఆ ఎన్నికల్లో వివేకాను ఓడించింది ఈ అవినాష్ రెడ్డి..ఈ భాస్కర్ రెడ్డి కదా ?అలాంటి వాళ్లకు మళ్ళీ టికెట్ ఇచ్చారన్నారు.నేను ఓడిపోతాను అని నమ్మకం మీకు ఉంటే ఎందుకు భయం ? మీకు భయం లేకపోతే వైఎస్ కుటుంబాన్ని మొత్తం ఎందుకు దించారని షర్మిల ప్రశ్నించారు. ఇంతమంది ఎందుకు ప్రచారం చేస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్ బిడ్డ,మీ చెల్లి అని చూడకుండా... నా గురించి... నా పుట్టుక గురించి..నా పేరు గురించి సోషల్ మీడియాలో ఎందుకు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు. జగన్‌కి ఓటమి భయం పట్టుకుందని అందుకే ఈ చర్యలు చేస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్ బిడ్డ ఎందుకు పోటీ చేస్తుందో జగన్ కి అర్థం అయ్యేలా చెప్తున్న అవినాష్ రెడ్డికి మళ్ళీ టికెట్ ఇవ్వడంతోనే పోటీ. చిన్నాన్న చంపించిన హంతకుడుకే టిక్కెట్ ఇచ్చారు కాబట్టే పోటీ అన్నారు. ఇతర ఏ వ్యక్తికి టిక్కెట్ ఇచ్చినా నేను పోటీ చేయకుండా ఉండేదాన్ని అన్నారు. ముందు సి.బి.ఐ. దర్యాప్తు కావాలి అని జగన్ అడిగారు, అధికారంలో వచ్చాక సి.బి. ఐ. విచారణ వద్దు అన్నారు. ఎందుకు విచారణ వద్దు అన్నారో జగన్ కడప ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అవినాష్ రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారు సమాధానం చెప్పాలని షర్మిల నిలదీశారు. కడప ఎన్నికలు, ధర్మానికి, డబ్బుకి జరుగుతున్న ఎన్నికలు అన్నారు. వైయస్సార్ పేరును సిబిఐ చార్జిషీట్ లో కాంగ్రెస్ చేర్చలేదని, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని వైఎస్‌ఆర్ పేరును ఎఫ్.ఐ.ఆర్. లో కూడా లేకపోతే జగన్ చేర్పించాడన్నారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి తో సుప్రీం కోర్టులో పిటీషన్ వేపించాడని కేసుల నుంచి బయటపడటానికి జగన్ చేసిన దుర్మార్గపు చర్య అని షర్మిల ఆరోపించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అందరు ఆలోచన చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ బాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అంటున్నాడు, రిమోట్ కంట్రోల్ గురించి జగన్‌కి బాగా తెలుసు, గత 5 ఏళ్లుగా మోడీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్, ఏ బటన్ నొక్కితే ఆ పని చేస్తున్నది జగన్ కాదా అని షర్మిల ప్రశ్నించారు. అదానీకి పోర్ట్ లు కట్టబెడుతున్నది జగన్, వైయస్ ఆర్ మరణంలో రిలయన్స్ హస్తం ఉందని చర్చ జరిగినా...అంబానీ చెప్పినవాళ్లకు ఎంపీ పదవి ఇచ్చారన్నారు. మణిపూర్ అల్లర్లు జరిగితే మాట్లాడకుండా రిమోట్ నొక్కితే సైలెంట్ గా ఉన్నది ఈ జగన్ కదా, మోడీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్ అని షర్మిల అన్నారు. ఈ సమావేశంలో పిసిసి మాజీ అధ్యక్షులు రాజమండ్రి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి జంగా కృష్ణమూర్తి, మండపేట కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థులు కామన ప్రభాకరరావు, రౌతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థి దొరబాబును గెలిపించండి

## - వైస్‌ఛైర్మన్ నెక్కంటి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న దవులూరి దొరబాబును గెలిపించాలని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ కోరారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక 5, 8 వార్డులలో విజయ సంకల్ప యాత్రలో భాగంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం స్థానిక మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నుంచి ప్రారంభించారు. పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న దవులూరి దొరబాబుకు, ఎంపి అభ్యర్థిగా పోటీచేయుచున్న చలమలశెట్టి సునీల్‌లకు ఓటు వేసి గెలిపించాలని వార్డులలోని ప్రజలను కోరారు. దీనిలో భాగంగా వార్డులోని ప్రజలు వైస్‌ఛైర్మన్ బృందానికి స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడి రాజశేఖర్, సిద్ధి బాబ్జి, కౌన్సిలర్లు విడదాసరి రాజా, సచివాలయాల కన్వీనర్ చింతా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ముమ్మన ప్రకాష్, సహారా రమేష్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపుదాం..



**కూనవరం, మేజర్ న్యూస్ :** పోలవరం, ఆదివాసీ చట్టాలు, పునరావాసం కోసం నిరంతరాయంగా పోరాడిన సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల సీపీఎం పార్టీ కార్యదర్శి పాయం సీతారామయ్య అన్నారు.మండలంలోని పెద్దర్కూర్, రేగులపాడు జోన్ లలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం కావాలంటే సీపీఎం పార్టీ గెలవాలని అన్నారు. ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిన టీడీపీ, వైసీపీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.2వ తారీఖున ఎమ్మెల్యే అభ్యర్థి పర్యటనకు భారీ సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మేకల నాగేశ్వరావు, నానుపల్లి వెంకటేశ్వరావు, పాయం సత్యనారాయణ, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్డీయేకు అధికారంతోనే సామాన్యులకు న్యాయం

- కనకారావు ఇన్నాళ్లు ఎక్కడున్నావయ్యా..?
- ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజల మనిషి
- ఆయన గెలుపు తథ్యం
- మీడియా సమావేశంలో చాపల, ఆకుమర్తి, కోరుమెల్లి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తేనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని కూటమి విజయం కోసం తాము కృషి చేస్తామని టీడీపీ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఆకుమర్తి చిన్నా మాదిగ, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోరుమెల్లి విజయశేఖర్ న్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు ఎన్డీయే కూటమిపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండిరచారు. ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేరుతున్నారన్నారు. ఎన్డీయే కూటమిని ఓడిరచడం వారి తరం కాదన్నారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్‌గా మాదిగలకు చేసిందేమీ లేదన్నారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంత మందికి న్యాయం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. దళితులపై దాడులు జరుగుతుంటే చోధ్యం చూడడం తప్ప కనకారావు ఇంకేమీ చేయలేకపోయారన్నారు. జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులు 70 కోట్లు దారి మళ్లించేశారని మండిపడ్డారు. ఈ ఐదేళ్లల్లో దళితులకు ఏం చేశారని అడిగితే అమ్మఒడి ఇచ్చామని చెప్పడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు నాయుడి హయాంలో దళితులకు నూరు శాతం న్యాయం జరిగిందన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజల మనిషని, నిత్యం ప్రజల్లో ఉంటే ఆయన త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారన్నారు. 59 ఉప కులాల వారంతా ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంటే ఉన్నామన్నారు. మార్గాని భరత్ రామ్ దళితులను వినియోగించుకుని వదిలేసే రకమన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని కనకారావుకు సూచించారు. మాట్లాడేందుకు ఇచ్చిన ప్రాధాన్యతన్నారు. మంత్రి తానేటి వనితను కొవ్వూరు నియోజకవర్గం నుంచి గోపాలపురానికి పంపేయడం మహిళలకు ఆ పార్టీలో లభించే ప్రాధన్యతని అన్నారు. విమర్శలు చేయడం మానేసి మాదిగ జాతి మనుగడ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రద్దు చేసిన 27 పథకాలను పునరుద్ధరిస్తామని హామీ చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. మాదిగలు, మాలలు, రెల్లీల కోసం ఏం చేయని వైకాపాకు వారిని ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతలపాటి కృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాయి అప్పన్నబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కవులూరి వెంకటరావు, సిటీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాచర్ల రమణ, చదలవాడ ప్రభాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఉల్లంపర్తి ఆనంద్, బత్తిన రవి కుమార్, టీడీపీ నాయకులు చిర్రా జయరాజ్, చాపల విక్రమ్, పైడిమళ్ల రాజేష్ పాల్గొన్నారు.

# సర్ ఆర్థర్ కాటన్ సేవలు మరువలేనివి

## - ఇఇ రామ్‌గోపాల్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సర్ ఆర్థర్ కాటన్ సేవలు మరువలేనివని ఏలేరు ఇరిగేషన్ ఇఇ డి.వి.రామ్‌గోపాల్ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఏలేరు ఇరిగేషన్ కార్యాలయం వద్ద కార్యాలయ సూపరింటెండెంట్ సిహెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహానికి రంగులు వేయించిన విగ్రహానికి, ఇఇ రామ్‌గోపాల్ చేతుల మీదుగా కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇఇ రామ్‌గోపాల్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు కాటన్ మహాశయుని చేసిన మంచిపని మరువకూడదని, ఉభయ గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా పేరు పొందడానికి ఆయన కృషి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి ఓటర్ స్లిప్‌ల పంపిణి

## - కమీషనర్ కె.వి.పద్మావతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టరు మరియు ఆర్వో ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలకు మే13న ఓటింగ్ జరగనున్న నేపథ్యంలో ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం కమీషనర్ పురపాలక సంఘ పరిధిలోని బిఎల్‌ఓలతో మున్సిపలు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ స్లిప్‌ల పంపిణి మే5వ తేది లోపు ప్రతీ ఒక్క ఓటర్‌కు అందజేయాలని, బిఎల్‌ఓలకు సూచించారు. అలాగే ఓటర్ పేరు ఇతర వివరాలు, స్లిప్‌ల పంపిణీ, పిఎస్‌ల పరిధిలోని ఓటర్‌లకు త్వరితగతిన అందజేసేలా సూపర్‌వైజర్‌లు పర్యవేక్షించాలని ఆమె తెలిపారు. ఈ స్లిప్‌లతో పాటు నిర్ణీత గుర్తింపు కార్డును ఓటరు పోలింగ్ స్టేషన్‌కు తీసుకువెళ్ళవలసి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో చంద్రశేఖరం, ఆర్‌ఐ సుబ్రహ్మణ్యం, సి2 ప్రసాద్, బిఎల్‌ఓలు, తదితరులు ఉన్నారు.

# తరాలు మారినా తరగని సంపద మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఎన్ని తరాలు మారినా తరగని సంపద గా మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం నిలుస్తుంది అని ప్రముఖ మహిళా వైద్యురాలు డా. అనుసూరి పద్మలత అన్నారు. మంగళవారం నాడు మెగా జూనియర్ కళాశాల లో శ్రీ శ్రీ జయంతి ఉత్సవం సమితి అధ్యక్షులు దేశిరెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏనాడైనా యువతరాన్ని ప్రభావితం చేసేదే శ్రీ శ్రీ కవిత్వం అన్నారు. విదేశాల మోజులో ఉన్న యువతను ఉద్దేశించి శ్రీ శ్రీ వ్రాసిన కవిత ను సభకు చదివి వినిపించారు. తాను ఎనిమిదవ తరగతి చదువుతుండగా కాకినాడ లో శ్రీ శ్రీ ని స్వయంగా కలిసిన అనుభూతిని ఆమె నెమరు వేసుకున్నారు. సమితి అధ్యక్షులు దేశిరెడ్డి బలరామనాయుడు మాట్లాడుతూ ఒక దశాబ్ద కాలం శ్రీ శ్రీ కవిత్వం కొనసాగిందన్నారు. విప్లవ కవిగా, సినిమా కవిగా, అభ్యుదయ కవిగా, ఏంతో సాహితీ విన్యాసం చేసిన కవి శ్రీశ్రీ అన్నారు. సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్, మెగా జూనియర్ కళాశాల డైరెక్టర్ గంగాధర చౌదరి మాట్లాడుతూ ఒక తరానికి స్ఫూర్తి ఆ మహాకవి అన్నారు. సభ్యులు గుడిపూడి గౌతమ్, నందనవనం జయకృష్ణ, గుత్తుల వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వేణు సమక్షంలో టీడీపీ నుంచి వైసిపిలోకి భారీ చేరికలు



**- శాటిలైట్ సిటీలో టి.డి.పికి గడ్డు పరిస్థితి పార్టీని వీడుతున్న సీనియర్ నాయకులు**

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన పలువురు మంత్రి మరియు వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు, జన్మభూమి కమిటీ సభ్యురాలు మరియు బూత్ ఇన్ చార్జ్ కొమిరిశెట్టి ధమన్న, బూత్ ఇంచార్జ్, సీనియర్ నాయకురాలు కెలికోటి రాజేశ్వరి మరియు బొబ్బిలి సత్యనారాయణ వారి అనుచరులు సుమారు 500 మందితో వైఎస్సార్సీపీలో చేరారు. వారందరికి మంత్రి వేణు కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించామన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క పథకమైన అందిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు. పార్టీ తరపున ప్రతి ఒక్కరూ ఇంటింటి ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసేలా చూడాలని కోరారు. జగనన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా అవసరాలకు తగినట్టు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి గాయత్రి,కాపా పోసిరత్నం,అంజలి దేవి,అరుణ కుమారి,వెంకట లక్ష్మీ,గంగాభవాని,పల్లి సాయమ్మ,జానకి,వసంత లక్ష్మీ, లావణ్య,వరలక్ష్మి, సుగుణ,రమణమ్మ, యడ్ల కాశీ, మహేశ్వరి, పావని,దేవి,ధనలక్ష్మి, చిన్ని,వెంకటలక్ష్మి, రాజేశ్వరి, లలితా మరియు పార్టీ నాయకయలు పాల్గొన్నారు.

# ఓసి పేద మహిళలు చేసిన పాపం ఏంటి ?

–పెరవలి మండల సర్వసభ్య సమావేశంలో నిలదీసిన మహిళా ఎంపిటిసిలు
–డ్వాక్రా శిక్షణ నిధులు మళ్లింపుపై నిలదీత



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండల సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 30వ తేదీ మంగళవారం పెరవల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీలు అడిగిన కొన్ని ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానం లేకుండా పోయింది. మల్లేశ్వరం ఎంపీటీసీ కోటిపల్లి దేవికారాణి పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల రాణి లు నాలుగో విడత ఆసరా అన్ని గ్రూపులకు నగదు జమ అవ్వలేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పేద ఓసి మహిళల గ్రూపులకు నాలుగో విడత ఆసరా నగదు బ్యాంకు ఎకౌంట్లో జమ అవ్వలేదని ఏపీఎం నాగరాజు దృష్టికి తీసుకువచ్చారు. డ్వాక్రా శిక్షణ కోసం మంజూరైన రెండు లక్షల రూపాయలతో శిక్షణ కార్యక్రమాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై ఏపీఎం నాగరాజు సమాధానం ఇస్తూ పెరవలి మండలంలో 1531 గ్రూపులకు గాను 930 గ్రూపులకు నాలుగో విడత ఆసరా రుణమాఫీ నగదు జమ అయ్యిందని ఓసీ మహిళలకు సంబంధించి 550 గ్రూపులకు నగదు జమ అవ్వలేదని ప్రభుత్వం నుండి నగదు రానందున జమ చేయలేదని దీనిపై పైఅధికారులతో నిత్యం మాట్లాడుతున్నామని తెలియజేశారు డ్వాక్రా శిక్షణ కోసం కేటాయించిన రెండు లక్షల రూపాయలను ఆసరా పథకం నిమిత్తం కాపవరం లో నడిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఆసరా సభలకు ఖర్చు చేశామని వివరణ ఇచ్చారు. దీంతో మహిళా ఎంపీటీసీలు దేవికారాణి ప్రమీలారాణి వనచర్ల దివ్య లు ఓసి పేద మహిళలు చేసుకున్న పాపం ఏమిటి అని నిలదీశారు అన్ని వర్గాలకు నగదు జమ అయి కేవలం ఓసి పేద మహిళల గ్రూపులకే నగదు జమ కాకపోవడం ఏమి దారుణం అన్నారు డ్వాక్రా శిక్షణ నిధులను ఆసరా సభలకు మళ్ళించడం దారుణం అని నిలదీశారు కానూరు అగ్రహారం ఎంపీటీసీ హరిదాసు సుబ్బారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉదయం 10 గంటలు వరకు తెరవడం లేదని కానూరు అగ్రహారం సచివాలయ సిబ్బందికి ఫోన్ చేస్తే బెదిరింపులు కు పాల్పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు దీనిపై మండల వ్యవసాయ అధికారిని మేరీ కిరణ్ వివరణ ఇస్తూ ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 8 గంటల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచేలాఆదేశిస్తామన్నారు తీపర్రు ఎంపీటీసీ తమ గ్రామంలో లోవోల్టేజ్ సమస్య గురించి సభ దృష్టికి తీసుకువచ్చి తగినన్ని విద్యుత్ ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేయాలని కోరారు ఖండవల్లి గ్రామానికి జూనియర్ కాలేజ్ మంజూరు అయిందని త్వరలో ఆ జూనియర్ కాలేజ్ ను ఖండవల్లి హైస్కూల్లో ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ వైస్ ఎంపీపీ వెంద్ర శ్రీనివాస్ ఎంపీడీవో కే హిమ మహేశ్వరి సూపరిండెంట్ ఎస్ రమేష్ ఈవోఆర్డి నరసింహమూర్తి ఎలక్ట్రికల్ ఏఈ నిశ్చల్ హౌసింగ్ ఏఈ విక్టర్ బాబు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ సిడిపిఓ శ్రీలక్ష్మి పెరవలి పీహెచ్సీ డాక్టర్ విజయకుమార్ కానూరు పీహెచ్సి డాక్టర్ హేమరాజు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ పంచాయతీరాజ్ ఏఈ రామచంద్ర రెడ్డి వ్యవసాయ అధికారిని మేరీకిరణ్ ఏపిఎం నాగరాజు వెటర్నరీ డాక్టర్ సల్మా ఆర్ ఐ కలిదిండి పద్మావతి ఎంపీటీసీలు సర్పంచులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- ప్రచారానికి ముందస్తు అనుమతి తప్పనిసరి
- పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగు, అత్యవసర సేవలు నిర్వహించే ఓటింగు తేదీలను తెలియ చేస్తాం
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల సుబ్రహ్మణ్యం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని , ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని అనుసరించి చేపట్టే కార్యక్రమాలను ముందస్తూగా రాజకీయ పార్టీల సమాచారం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ , తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీ లత, పార్లమెంట్ జనరల్ సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యయపరిశీలకులు, జాయింట్ కలెక్టర్ తేజభరత్, ఎన్నికల పరిశీలకులు సమక్షంలో రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల విధి విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్/ డి ఈ ఓ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల పోటీలో నిలిచే అభ్యర్థులు ఖరారు అవ్వడం జరిగిందనీ , తదుపరి ప్రక్రియ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఏప్రియల్ 25 వరకూ ఉన్న ఓటర్ల సంఖ్య పై జాబితా ప్రకటించడం జరిగిందనీ, వాటినీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ప్రతి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మిగిలిన అభ్యర్థులకు చెల్లింపు ఆధారంగా ఓటర్ల జాబితా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్చి 16 నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రావడం జరిగిందన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకుని సమావేశాలు, ర్యాలీలు తీసుకుని నిర్వహించాలన్నారు. కరపత్రాల, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ముద్రించినట్లు ప్రింటర్, ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. తుది ఎన్నికల జాబితా ఈరోజు అందచేసేవి, పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచడం జరుగుతుందని పార్లమెంటు సాధారణ పరిశీలకులు కే. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుగుణంగా అభ్యర్థులు ప్రవర్తించాలని కోరారు. పోటీలో నిలిచే అభ్యర్థులు ఖచ్చితంగా కొన్ని హక్కులు ఉంటాయని, అదే విధంగా ఎన్నికల యంత్రాంగం కూడా కొన్ని హక్కులు, అధికారులూ కలిగి ఉంటాయని బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ ఇవ్వడం జరుగుతుందని, అదే కేవలం సమాచారం కోసం మాత్రమే అని, ఓటరు గుర్తింపు కార్డు, లేదా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఇతర ఫోటో గుర్తింపు ద్వారా మాత్రమే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. మాక్ పోలింగ్ ఉదయం 5 గంటలకి సమయానికి ముందుగా ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ ఏజెంట్స్ చేరుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 50, ఓట్లు పోల్ చేస్తారని తెలిపారు.